




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 06 అక్టోబర్ 2025 ఋ


# కాంగ్రెస్ ఖాతా తెరిచేనా..?

**నియోజక వర్గ ఇంచార్జ్ పై సీనియర్ల గుర్రు.....**

**కుమ్ములాటలతో కుత కుత...**

**పార్టీలో సమన్వయ లోపం...**

**ఎవరికి వారే యమునా తీరే...**

**నియోజక వర్గ ఇంచార్జ్ ఒంటెద్దు పోకడ....**

**అసంతృప్తిలో నాయకులు,కార్య కర్తలు.....**



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ సిద్ధిపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల్లో అసంతృప్తి నివురు గప్పిన నిప్పులా ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిద్ధిపేట నియోజక వర్గంలో ఎన్ని ఎంపిటీసీ , ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నేతలను,కార్యకర్తలను ప్రశ్నిస్తే పెదవి విరుపు సమాధానాలు చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది.నియోజక వర్గ ఇంచార్జ్ ఒంటెద్దు పోకడ వల్ల గెలుపు పై బిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి.సిద్ధిపేట అర్బన్ ,సిద్ధిపేట రూరల్ నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట ఐదు మండలాల్లో గత స్థానిక ఎన్నికల్లో ఐదు జెడ్పిటిసి స్థానాలను టిఆర్ఎస్ కైవసం చేసుకుంది ,ఐదు మండలాల ఎంపీపీ ఎన్నికల్లో నాలుగు స్థానాలను బి ఆర్ ఎస్ కైవసం చేసుకోగా మరొక స్థానం కాంగ్రెస్ టిఆర్ఎస్ పొత్తులో భాగంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంది.గతంలో కనీసం ఒక్క ఎంపీపీ సీటైనా పొత్తులో బాగంగా దక్కింది ఈ సారి అదికూడా దక్కకపోవచ్చు అంటూ కొందరు కాంగ్రెస్ వారే చెప్పడం విడ్డూరం.సీనియర్లను పట్టించుకోక పోవడం వల్ల వారు ఇంచార్జీ వైఖరిపై గుర్రు ఉన్నట్లుగా తెలుస్తోంది.పార్టీలో కొనసాగుతున్న కుమ్ములాటలు కుత

మిగతా 2 లో..

## రెండూ దోపిడి పార్టీలే...

# హామీలతో కాంగ్రెస్ పార్టీ

**ప్రజలకు మోసం చేస్తుంది**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**




**అందోల్ మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రం లో పాలించిన... పాలిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ దోపిడి పార్టీలే అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. ఆదివారం అందోలులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించిన అలయ్ బాలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ దోచుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడానికి డబ్బులు లేకపోవడంతో భాదపడుతుందని, ఎన్నికల్లో అబద్ధపు హామీలను ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. దోచుకోవడానికే అధికారంలోకి రావాలన్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లక్ష్యమని అన్నారు.ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల

మిగతా 2 లో..

## జెడ్పీటీసీ పదవి కోసం

# ఉద్యోగం వదిలి బరిలోకి..!

**ఎస్సీ మహిళా రిజర్వేషన్‌తో కొండాపూర్**

**రాజకీయాల్లో కొత్త జోష్**

**పార్టీ పట్ల నిబద్ధత పదవి సాధనే లక్ష్యం**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో రానున్న స్థానిక సంస్థల జెడ్పీటీసీ ఎన్నికల వేడి మొదలైంది. ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ దాఖలుదశ ప్రారంభం కానుండటంతో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ముఖ్యంగా ఈసారి కొండాపూర్ జెడ్పీటీసీ స్థానం ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తీవ్ర చర్చల్లో నిమగ్నమయ్యారు.పార్టీకి సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రముఖ నాయకులు ఈసారి ఆ అవకాశం తమదే కావాలని సంకల్పించారు. అయితే రిజర్వేషన్ కారణంగా వారి సతీమణులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న నేపథ్యంలో, జెడ్పీటీసీ పోటీ కోసం వారు స్వచ్ఛందంగా ఉద్యోగాలకు రాజీనామా చేసి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు మండల రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.స్థానిక స్థాయిలో ప్రభావం ఉన్న నేతలు అవకాశాన్ని కోల్పోకూడదని భావిస్తూ, లాబీయింగ్ వేగవంతం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటి నుంచీ సమానంగా పోటీ ఉత్కంఠగా మారనుందని రాజకీయ విశ్లేషకుల అంచనా.కొండాపూర్

మిగతా 2 లో..

# బీజేపీకి షాక్

**హరీష్ రావు సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరిన బీజేపీ నాయకులు**



2 లో..

## వరద ప్రభావంతో దుర్గామాత ఆలయం

# అతలాకుతలం



2 లో..

## రెండూ దోపిడి పార్టీలే...

# హామీలతో కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజీ తరువాయి..)

కారణంగా వేల ఎకరాల పంటలు నాశనమయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం పంటల నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో అధర్మ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కోర్ట్ కేసుల పేరుతో స్థానిక ఎన్నికలు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందన్నారు. బిజెపి 42 శాతం రాష్ట్రంలో ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. కేంద్రంలో 27 మంది బీసీమంత్రులు ఉన్నారని, రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారని ఆయన ప్రశ్నించారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించింది మోడీ ప్రభుత్వం అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కేంద్ర ఫైనాన్స్ నిధులను దారి మళ్ళించడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది అన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో మెజార్టీ సీట్లను గెలుచుకొని దేశ ప్రధాని నరేంద్రమోడీకి గిఫ్ట్‌గా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అంతకుముందు వట్టిపల్లి మండలం పోతుల భూగోడ గ్రామానికి చెందిన న్యాయవాది చంటి దేవిక ప్రభు తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని సుమన్, జిల్లా నాయకులు సంగప్ప, రాధాకృష్ణ దేశ్పాండే, ప్రభాకర్ గౌడ్, వెంకట నరసింహారెడ్డి, అనంతరావు కులకర్ణి, జోగినాథ్, జగదీశ్వర్, గోపాల్ రావు, గాజుల అనిల్, వెంకటేశం, ప్రభాత్, రాములు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి షాక్



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

న్యాల్కల్ మండలంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రాజోల, మరియంపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నాడు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి గులాబీ (పార్టీ) కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి పార్టీ లో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా.. ఎమ్మెల్యే మాణిక్ రావుతో పాటు తన దృష్టికి తీసుకరావచ్చని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పాండు రంగారావు పాటిల్, బస్వరాజ్ పాటిల్, మల్లప్ప, శివకుమార్, భీమన్న, రాజు ఉన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం

**మద్దూర్/మేజర్ న్యూస్....**




ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని లకావత్ కళ్యాణి నీ ఆదివారం యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అభినందించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బెక్కల్ గ్రామపంచాయతీ పరిధిలో గల శివాలి తండాకు చెందిన లకావత్ కళ్యాణి ఇటీవల నిట్ ఫలితాల్లో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన కళ్యాణిని తమ నివాసానికి వెళ్లి అభినందించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితులపై ఫోన్ ద్వారా తనకు తెలిసిన మిత్రులకు సమాచారం అందించడంతో తనతోపాటు మిత్రులు అందించిన 22 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకొని కన్నవారికి మన ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం తమకు ఆర్థిక సాయం అందజేసిన సభ్యులందరికీ కళ్యాణి కుటుంబ సభ్యులు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ గ్రామ మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, లకావత్ యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ బాలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్, మహేష్ గౌడ్, జక్కు నరేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, లింగాల సాగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఖాతా తెరిచేనా..?

(మొదటి పేజీ తరువాయి..)



కుత ఉడుకుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు అవే ఇబ్బందులు పడ్డాము, ఇప్పుడు అధికారంలో ఉండి కూడా అవే ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో జండాలు మోసినవారికి స్థానం లేదంటూ విమర్శలు వెలువడుతున్నాయి. నియోజక వర్గ ఇంచార్జీ వైఖరిలో మార్పు రాదు, కాంగ్రెస్ పార్టీ కి గెలుపు లేదంటూ వ్యంగ్య%శీ%గా పార్టీ నాయకులే మాట్లాడుకోవడం చర్చనీయాంశం. పార్టీలో ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి పరాభవం తప్పదనే ఆరోపణలు ఉన్నాయి.

## జెడ్పీటీసీ పదవి కోసం ఉద్యోగం వదిలి బరిలోకి..!

(మొదటి పేజీ తరువాయి..)

రాజకీయాల్లో ఈసారి మహిళా రిజర్వేషన్ కొత్త సమీకరణాలకు దారి తీస్తుందనే చర్చలు ఊపందుకున్నాయి. "పార్టీకి విశ్వాసంగా సేవ చేసిన నాయకుల త్యాగానికి ఫలితం వస్తుందా?" అనేది ఇప్పుడు మండల ప్రజల్లో ప్రధాన చర్చగా మారింది.

## వరద ప్రభావంతో దుర్గామాత ఆలయం అతలాకుతలం

### ప్రవాహంలో కొట్టుకుపోయిన ప్రసాదం విక్రయ కేంద్రం, ఆలయం ముందు రేకులు, గ్రిల్స్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మంజీరా ఉధృతి ఏడుపాయల ఆలయానికి నష్టం మిగిల్చింది. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం చెంత ఎన్నడూ లేని విధంగా ఈసారి వరద ఉధృతి విపరీతంగా కొనసాగింది. 2016 తర్వాత ఈసారి రికార్డు స్థాయిలో 50 రోజుల పాటు ఆలయాన్ని అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. వరద ఉధృతి విపరీతంగా ఉండటంతో వనదుర్గమ్మ ప్రధాన ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీపాయ ఉధృతంగా ప్రవహించింది. దీంతో ప్రసాదం విక్రయ కేంద్రం షెడ్డు, ఆలయం ముందు రేకులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. అమ్మ వారి ప్రధాన ఆలయం మండపం గ్రిల్స్, జాలీలు, యాగశాల గ్రిల్స్, క్యూ లైన్ గ్రిల్స్, రేకులు, గ్రానైట్ బండలు, టైల్స్ పెద్ద ఎత్తున ధ్వంసమయ్యాయి. పైనుంచి వరద ప్రవాహంలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలు ఆలయం మండపం గ్రిల్స్ కు తట్టుకొని పేరుకుపోయాయి. ఆదివారం ఉదయం వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ మరియు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, బ్రహ్మచారి, శ్యామ్ ఆలయ సిబ్బంది ఆలయంలోకి ప్రవేశించి వరద వల్ల ఏర్పడిన నష్టాన్ని పరిశీలించారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎంపీపీ పరామర్శ.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నారదాసు శ్రీకాంత్, నారదాసు నరసయ్య, లు ఇటీవల మృతి చెందారు. స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తెలిపిన సమాచారం మేరకు ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఆదివారం పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించారు. శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్న నారదాసు శ్రీకాంత్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి తో పాటు పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సాయిలు, బి ఆర్ ఎస్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, మాజీ ఎంపిటిసిలు గుజ్జుక సమ్మయ్య, గుళ్ళ సత్య కళ ఆనందం, గవ్వల గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఆర్.ఎస్.ఎస్ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద సంచాలన్ కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకుడు వి..ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీనగర్ రామ మందిరం నుంచి హనుమాన్ ఆలయం వరకు ఆర్.ఎస్.ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బొల్లారం ఉప మండల ఆధ్వర్యంలో నిర్వహించిన కవాతు ర్యాలీనిర్వహించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... దేశభక్తితో పాటు ఆచార సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శత జయంతి ఉత్సవాలను జరుపుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ సభ్యులు వి.వేణు పాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



### మహిపాల్ పై దాడి చేసిన వారిపై

# అట్రాసిటి కేసు నమోదు చేయాలి

### - తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సిపి కి ఆదేశం



**గజ్వేల్ మేజర్ న్యూస్**

దళితుడైన దేవి మహిపాల్ పై దాడిచేసి సంపే ప్రయత్నం చేసిన వారిపై హత్యయత్నం మరియు అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆదివారం నాడు గజ్వేల్ ప్రభుత్వ హస్పటల్ లో చికిత్స పొందుతున్న మహిపాల్ ను రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించి పోలిస్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా పండుగ నాడు దేవి మహిపాల్ మాల సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తనకు ఉన్న గొర్లను మోపుతుండగా పక్క భూమిగల వ్యక్తులు ముదిరాజ్ కులానికి చెందిన బచ్చలి ఎల్లయ్య, బచ్చలి మల్లయ్య, బచ్చలి మహేశ్ లు వచ్చి అకారణంగా దాడిచేస్తే ఒకేఒక దెబ్బకు గొర్రె పుర్రెపలిగి ప్రాణం పోయింది. అదే దెబ్బ దేవి మహిపాల్ మిదా పడితే గొర్రెలాగా మహిపాల్ పరిస్థితుండేది. గొర్రెను చంపిన తర్వాత మహిపాల్ ను అందుకొని కులం పేరుతో తిట్టుకుంటూ విపరితంగా కొట్టి ప్రాణం తిసే ప్రయత్నం చేసారని బాధితులు చెప్పిన మాటల ద్వారా తెలిసిందన్నారు. నిందుతులపై హత్యయత్నంతో పాటు అట్రాసిటి కేసు నమోదు చేయాలని పోలిస్ శాఖ వారిని అదేశించారు. భూమి విషయంలో ఇరువురి మద్య తగదాలుంటే ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా పరిష్కరాన్ని పొందవచ్చాన్నారు. భూ సమస్య పరిష్కారానికి చట్టాలున్నాయు, న్యాయ స్థానాలున్నాయు వాటిని అస్రయుంచి న్యాయం పొందాలి కాని బౌతిక దాడులు పరిష్కారం కాదని హితువు పలికారు. ప్రభుత్వ హస్పటల్ లో వైద్యుల పనితీరు బాగాలేదని వెంటనే డి ఎమ్ హెచ్ ఓ సందర్శించి సమయపాలన పాటించని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తయన్న వైద్యలపైనా చర్యతిసుకొని రొగులకు వైద్యులు అందుబాటులో ఉండే విదంగా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ దళిత ఉపాద్యాయ సంఘం నాయకులు సత్యనారయణ , అంబేడ్కర్ అవార్డు గ్రహితలు పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనువాస్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బిజెపి రూరల్ మండల ప్రభారి జిలెల్ల రమేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ ముత్తినేని రాజు లు అన్నారు. ఆదివారం పుల్లూరు గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందరం కలిసి కట్టుగా ఎన్నికల్లో కస్టపడి ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ సీట్ల ను కైవసం చేసుకుందామని అన్నారు. అనంతరం సమావేశం లో భాగంగా ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల పేర్ల ను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోయిని సురేష్, గుర్రం త్రిలోచన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తాడేపు యాదగిరి, నవీన్, రాకేష్ జిల్లా నాయకులు, పాపన్నగారి సురేష్ గౌడ్, బైతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను కలిసిన రాయికోడ్ మండల బిఆర్ఎస్ నాయకులు

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్




విజయదశమి దసరా పండుగను సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారికి మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు రేపు వట్టిపల్లి లో నిర్వహిస్తున్న అలై బలై కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్,మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మౌలానా, నాయకులు విట్టల్ రెడ్డి,టీవీ9 రిపోర్టర్ శ్రీకాంత్, కూన దొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వీడి బీజేపీలో చేరిన రాయికోడ్ తాజా మాజీ ఎంపీపీ మొగులప్ప




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్

జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో ఆందోల్ మండలం సంగుపేట వద్ద గల లక్ష్మీ నరసింహా ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తాజా మాజీ ఎంపీపీ సిర్గపురం మొగులప్ప కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ సిర్గపురం మొగులప్పను కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈయొక్క కార్యక్రమంలో మండల ఇన్చార్జి విట్టల్ రెడ్డి, జిల్లా కార్యవర్గం సభ్యులు సతీష్ పాటిల్ మాణిక్, మరియు తదితరులు పాల్గొన్నారు




# పార్టీని నాయకులను నమ్మినవారికి మేలు జరిగేనా?

కొల్చారం మేజర్ న్యూస్



కొల్చారం మండల కేంద్రంలో హార్ట్ టాపిక్ గా మారిన జడ్పిటిసి ఈ సీట్ కోసం చాలా మంది పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది స్థానికులు కాకుండా ఇతర మండలాల నుండి వచ్చిపోటీ చేస్తున్నట్లు గుసగుసలు బాగానే వినిపిస్తున్నాయి కానీ సొంత మండల కేంద్రమైన కొల్చారం నాయకుల పరిస్థితి ఏంటి చాలా సంవత్సరాలుగా పార్టీని నాయకులను నమ్మి పార్టీలో సేవలు అందిస్తున్న వారి పరిస్థితి ఏంటి గత కొన్నిసంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి వెంబడి ఉంటూ వివిధ పార్టీలో ఆమెకు తోడు నీడగా ఉంటూ ప్రతి విజయంలో అండగా ఉంటూ ముందుకు నడుస్తున్న ముత్యం ప్రవీణ్ కుమార్ కొల్చారం మండలం గ్రామ స్థానికులు ఇప్పుడు జరగబోయే జెడ్పిటిసి స్థానానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ జెడ్పిటిసి స్థానానికి ఎవరిని ఎంపిక చేస్తుందో అని స్థానికులు ఎదురు చూస్తున్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో సునీత లక్ష్మారెడ్డి హయాంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సేవలు అందించిన స్వశక్తితో రాజకీయాల్లోకి వచ్చి పలు పదవుల్లో సేవలు అందించి యువతకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటున్న ముత్యం ప్రవీణ్ కుమార్ ఇప్పుడు జరగబోయే జడ్పిటిసి ఎన్నికలకు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది కానీ కొల్చారం మండలంలో చాలామంది పేర్లు రేసులో ఉన్నట్లు గుసగుసలు బాగానే వినిపిస్తున్నాయి జడ్పిటిసి కొల్చారంస్థానానికి ఈసారి అన్ని అర్హతలు ఉన్న ముత్యం ప్రవీణ్ కు ఛాన్స్ ఇస్తారని కొల్చారం గ్రామ మండలంలో నాయకులతోపాటు ముత్యం ప్రవీణ్ కుమార్ కూడా ఆశగా ఉన్నట్లు తెలుస్తుంది.

# పెద్ద శంకరంపేటలో స్వయం సేవకుల పథ సంచలన్..

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో స్వయం సేవకులు ఆదివారం పథ సంచలనం కార్యక్రమం నిర్వహించారు.. పేటలోని రామాలయం నుండి భవాని కమాన్ పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ గాంధీ చౌరస్తా గడికోట మార్కండేయ మందిర్ మీదుగా రామాలయం వరకు చేరుకున్నారు.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణవేష్ దారితో స్వయం సేవకులు పథ సంచలనలో పాల్గొన్నారు.. అధిక సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ .. వి హెచ్ పి బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు రవి వర్మ సతీష్ గౌడ్ మధు శ్రావణ్ కుమార్.. విశ్వేశ్వర్ శివశంకర్ . సురేష్. వంశీ. వెంకట్.. రాములు ఆ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# నేడు ప్రజావాణి రద్దు......

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

స్థానిక సంస్థల ఎన్నికల నియమాళీ అమలులో ఉన్నందున నేడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసే వరకు కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినందున ప్రజావాణి కార్యక్రమం కోసం కలెక్టరేట్ కు ఎవరు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు.

# నిజాంపేటలో ఆర్.ఎస్.ఎస్ పథసంచాలన్

రామాయంపేట మేజర్ న్యూస్



రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)వారి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన వీధుల గుండా సేవకులు కవాత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వయంసేవకులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎస్ ఎస్ వెళ్లాలని ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలని సూచించారు.

## అన్న ప్రసాద వితరణకు విరాళం.....



**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్......**

మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంకు దుర్షేడ్ గ్రామం కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు రాపల్లి మహేష్ దివ్య దంపతులు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ శాలయందు ఆదివారం రోజున మహారాజ పోషకులుగా శాశ్వత సభ్యులుగా 1,00,116 రూపాయల విరాళం చెల్లించి సభ్యులుగా చేరారు . కార్యనిర్వాహణాధికారి వెంకటేష్ వారికి రసీదు అందించారు.



## మాధవరెడ్డి సేవలు మరువలేనివి

**అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్..,..**

ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పన్యాల మాధవరెడ్డి సేవలు మరువలేనివని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన మాధవరెడ్డి దశ దిన కార్యక్రమాన్ని మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాన్ని సందర్శించి ఆయన సేవలను కొనియాడారు .గ్రామంలో 20 సంవత్సరాలు ఏకగ్రీవ సర్పంచుగా పదవి చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు ఆయన సేవలు కొనియాడారు. మృతుని జ్ఞాపకార్థంగా గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వంతో చర్చించి కొన్ని నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూ%శీ%కుంట నర్సారెడ్డి, నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, గాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, నవీన్ రెడ్డి,రెడ్డి పల్లి నరసింహా రెడ్డి, బాలా గౌడ్, కొమురయ్య,ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధు తో పాటు వివిధ పార్టీల నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కుకునూరుపల్లిలో ఆర్ఎస్ఎస్ ర్యాలీ...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.రామాలయం నుండి ర్యాలీని ప్రారంభించి రాజీవ్ రహదారిపై ఎల్లమ్మ దేవాలయం గుండ రామాలయం వద్ద ముగించారు.పలు రాజకీయ పార్టీ నాయకులు ఆర్ఎస్ఎస్ ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ దేశభక్తిని చాటుకున్నారు.ఆర్ఎస్ఎస్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి సభ్యునికి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నందకిషోర్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపిటిసి బరిలో సాన యాదగిరి



**మిరుదొడ్డి , మేజర్ న్యూస్..........**

ఎంపిటిసి బరిలో ఉన్నట్లు సాన యాదగిరి అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆశీర్వాద , బి ఆర్ ఎస్ పార్టీ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్ ను స్పూర్తిగా తీసుకొని ముందుకెళు_న్నానని అన్నారు .జరుగబోయే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలు అందిస్తానని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయ రంగంలోకి రావడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల కోసం పనిచేస్తూ ప్రజల్లో ఉండి సేవ చేయడం వలన ఎంతో సంతృప్తి ఉంటుందని తెలిపారు. ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి రాజకీయంలోకి రావడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

**సిద్ధిపేట ప్రతినిధి/కోహెడ, మేజర్ న్యూస్......**



మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**




నంగునూరు మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు, నంగునూరు మండలం కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు, యువకులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు కేక్ కట్ చేశారు. అనంతరం రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు ముంద్రాయి గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ పరిసర ప్రాంతంలో శ్రీకాంత్ రెడ్డి 53 సంవత్సరాల సందర్భంగా 53 పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అతిగా వాడితే అనర్థమేనట..!

జీలకర్రను మసాలాగా ఉపయోగిస్తారు. ఇది కేవలం మసాలా దినుసు మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఒక ఔషధ నిధి అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. జీలకర్రను సరైన మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది అనేక అనారోగ్యాలు, వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. జీలకర్ర తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కాబట్టి, జీలకర్ర అతి వినియోగం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో తప్పక తెలుసుకోండి..ప్రతి ఇంట్లోనూ జీలకర్రను తప్పనిసరిగా ఉపయోగిస్తారు. ప్రతి వంటకం పోపులో జీలకర్రను వాడటం వల్ల ఆహారం రుచి మారుతుంది. రుచిని పెంచడమే కాకుండా, జీలకర్రను ఉపయోగించడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆయుర్వేదంలో జీలకర్ర ఒక ముఖ్యమైన ఔషధంగా పరిగణించబడుతుంది.

# ఈ ఆకు కూర విలువ తెలిస్తే తినేస్తారు..!



శీతాకాలంలో ఎన్నో రకాల ఆకుకూరలు లభిస్తాయి. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ సీజన్‌లో పోషక లక్షణాలతో నిండిన అనేక రకాల ఆకుకూరలను మీరు ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ఒకటి బతువా ఆకుకూర. శీతాకాలంలో వచ్చే వ్యాధులను నివారించడానికి ఈ ఆకు కూరను మీ ఆహారంలో తప్పక ఉపయోగించాలని చెబుతున్నారు. మీరు దీనితో పప్పు, పరాఠా, కూర చేసుకోవచ్చు. అంతేకాదు.. బతువా సూప్ కూడా తయారు చేస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యంతో నిండి ఉంటుంది. కాబట్టి, బతువా లెక్కలేనన్ని ప్రయోజనాలేంటో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇక్కడ చూద్దాం..మలబద్ధకం నుండి ఉపశమనం: జీర్ణ సమస్యలు ఉన్నవారికి బతువా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువా ఆకుకూరలను చేర్చుకోండి. ఇది మీ కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది.మలబద్ధకం నుండి ఉపశమనం: జీర్ణ సమస్యలు ఉన్నవారికి బతువా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువా ఆకుకూరలను చేర్చుకోండి. ఇది మీ కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది.బరువు తగ్గడానికి: బతువా ఆకుకూరలు బరువు తగ్గడానికి ఒక అద్భుతమైన ఎంపిక. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉండటానికి సహాయపడుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీల ఆహారం కూడా. మీరు దీన్ని మీ బరువు తగ్గించే ఆహారంలో అనేక విధాలుగా చేర్చుకోవచ్చు.మధుమేహ రోగులకు ప్రయోజనకరం: బతువా ఆకుకూరలు డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణ స్థాయిలో ఉంటాయి. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే, బతువా ఆకుకూరలు తప్పకుండా తినండి.జుట్టుకు ప్రయోజనకరం: బతువాలో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఇతర విటమిన్లు, ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. మీరు జుట్టు రాలడంతో బాధపడుతుంటే, మీ ఆహారంలో బతువాను చేర్చుకోండి ఎందుకంటే ఇది మీ జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది: బతువాను రోగనిరోధక శక్తిని పెంచేదిగా పిలుస్తారు . ఇందులో అమైనో ఆమ్లాలు, ఫైబర్ మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉంటాయి. ఇది శీతాకాలపు అనేక అనారోగ్యాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది.

# ఇవి తింటే చాలు హార్ట్ సేఫ్..




కొన్ని పండ్లు ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి సహాయపడతాయని మీకు తెలుసా..? ఈ పండ్లలోని పోషకాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, ధమనులు గట్టిపడకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అందువల్ల వీటిని తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఈ పండ్ల గురించి ఈ స్టోరీలో మరిన్ని విషయాలు తెలుసుకుందాం..

ఈ ఆధునిక యుగంలో మారుతున్న జీవనశైలి కారణంగా గుండె జబ్బులు గణనీయంగా పెరిగిపోయాయి. గుండెకు సంబంధించిన సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లు, శరీరానికి సరైన శ్రమ లేకపోవడం. అందుకే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కొన్ని పండ్లను రోజూ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ముఖ్యమైన పండ్లు గురించి నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దాం. బెర్రీలు బెర్రీలు యాంటీఆక్సిడెంట్లకు నిలయం. వీటిలో ఉండే ఆంథోసైనిన్స్ శరీరంలో మంటను తగ్గించి, చెడు కొలెస్ట్రాల్  ఆక్సీకరణను అడ్డుకుంటాయి. ఈ చర్య వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గుతుంది. ఫలితంగా గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బెర్రీలలో ఫైబర్, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. అరటిపండు అరటిపండ్లు పొటాషియంకు అద్భుతమైన వనరు. ఇవి శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. అరటిపండ్లలోని ఫైబర్, మెగ్నీషియం కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దానిమ్మ దానిమ్మలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ధమనుల గోడలు గట్టిపడకుండా నివారిస్తాయి. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. దానిమ్మ రసాన్ని తరచూ తాగడం వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కివిలో విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కివి శరీరంలో మంటను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. దీనిలోని ఫైబర్ కొలెస్ట్రాల్ శోషణను తగ్గించి గుండెను రక్షిస్తుంది.అవకాడో అవకాడోలు ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరు. వీటిలో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్  స్థాయిలను పెంచుతాయి. అవకాడోలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండెకు చాలా మేలు చేస్తాయి.ఈ పండ్లను రోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు. అయితే ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# సైలెంట్ కిల్లర్‌తో ప్రాణాలకు ముప్పు..





## - ఈ సింపుల్ టిప్స్‌తో బీపీకి చెక్ పెట్టొచ్చు..

అధిక రక్తపోటు సాధారణం.. కానీ దానిని విస్మరించడం ప్రమాదకరం. సకాలంలో దీనిని పరిష్కరించడంలో విఫలమైతే గుండె, మూత్రపిండాలు, మెదడు వ్యాధులు వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది. ఈ వ్యాసంలో, అధిక రక్తపోటుకు గల కారణాలు ఏంటి... నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి...? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

సైలెంట్ కిల్లర్‌తో ప్రాణాలకు ముప్పు.. ఈ సింపుల్ టిప్స్‌తో బీపీకి చెక్ పెట్టొచ్చు..

సైలెంట్ కిల్లర్.. హైపర్ టెన్షన్.. అంటే అధిక రక్తపోటు.. అని అర్థం.. ఇది దీర్ఘకాలికంగా ధమనులలో రక్తపోటు పెరిగే పరిస్థితి.. దీనికి సాధారణంగా లక్షణాలు ఉండవు.. కానీ చికిత్స చేయకుండా వదిలేస్తే గుండెపోటు, స్ట్రోక్, కిడ్నీ వైఫల్యం వంటి వ్యాధులకు కారణమవుతుంది. అధిక రక్తపోటు అనేది శరీరాన్ని లోపలి నుండి క్షీణింపజేసే విషం లాంటిదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. అమెరికాలో, జనాభాలో సగానికి పైగా అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. భారతదేశంలో.. 20 కోట్లకు పైగా ప్రజలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక ప్రకారం.. భారతదేశంలో 25 నుండి 54 సంవత్సరాల మధ్య వయస్సు గల వారిలో దాదాపు 35 శాతం మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు.ఇంత తీవ్రమైన పరిస్థితి ఉన్నప్పటికీ, ప్రజలకు దాని గురించి ఖచ్చితమైన సమాచారం లేకపోవడం, అవగాహనతో ఉండకపోవడం ఆశ్చర్యకరం.. సాధారణంగా, ఒక వ్యక్తి రక్తపోటు 120/80 ఉంటుంది. అయితే, అది 130/80కి చేరుకుంటే, అది పెరిగినట్లు పరిగణిస్తారు.. అంతకంటే.. ఎక్కువగా ఉంటే దీన్ని తేలికగా తీసుకోకండి.. సకాలంలో దీనిని పరిష్కరించడంలో విఫలమైతే గుండె, మూత్రపిండాలు, మెదడు వ్యాధులు వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది. అధిక రక్తపోటుకు గల కారణాలు ఏంటి..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..

రక్తపోటు పెరగడానికి ప్రధాన కారణాలు..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ.. అధిక రక్తపోటుకు ప్రధాన కారణం సరైన ఆహారం తినకపోవడం అలాగే ఉప్పు, వేయించిన ఆహారాలు, కొవ్వు పదార్థాలు అధికంగా ఉన్న ఆహారాలు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అదనంగా, అధిక చక్కెర - జంక్ ఫుడ్ కూడా రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి..మరో ప్రధాన కారణం ఒత్తిడి - జీవనశైలి.. నిరంతర ఒత్తిడి గుండె, మెదడు రెండింటికీ హానికరం. దీర్ఘకాలిక ఒత్తిడి, నిద్ర లేకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం ఇవన్నీ రక్తపోటును పెంచుతాయి. అదనంగా, బరువు పెరగడం, ధూమపానం, మద్యపానం కూడా అధిక రక్తపోటుకు ప్రధాన కారణాలని వైద్య నిపుణులు అజిత్ జైన్ చెప్పారు.

రక్తపోటును నియంత్రించే ఆహారాలు ఆహారంలో ఉప్పు తగ్గించండి..వంట చేసిన తర్వాత ఆహారం మీద ఉప్పు చల్లుకోకండి.ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం తగ్గించండి.తాజా, ఆకుపచ్చ ఆకు కూరలు తినండి.మీ ఆహారంలో పండ్లు, పప్పులు  గింజలను చేర్చుకోండి.ఆకుకూరలు శరీరంలోని పొటాషియం స్థాయిలను పెంచుతాయి. ఇది రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.ఓట్స్, వేరుశెనగలు, వాల్‌నట్‌లు, బాదం వంటి ఆహారాలు కూడా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి క్రమంగా రక్తపోటును తగ్గిస్తాయి.మీ శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోండి . డీహైడ్రేషన్ వల్ల రక్తపోటు పెరుగుతుంది. రోజుకు 7 నుండి 8 గ్లాసుల నీరు త్రాగడం అలవాటు చేసుకోండి. టీ - కాఫీ తీసుకోవడం పరిమితం చేయండి.శారీరక శ్రమ - ధ్యానం.. పైన పేర్కొన్న చర్యలతో పాటు, వ్యాయామాన్ని మీ జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

# పనీర్ తింటే ఏమవుతుందో తెలిస్తే షాకే..

పనీర్ అంటే చాలా మందికి ఇష్టం. ముఖ్యంగా శాకాహారులకు ఇది ప్రోటీన్ కోసం మంచి ఆహారం. కానీ రోజూ పనీర్ తినడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ అని నిపుణులు చెబుతున్నారు. పనీర్ రోజూ తినడం మంచిదేనా..? కాదా..? అనే దానిపై పోషకాహార నిపుణులు ఏం అంటున్నారో ఈ స్టోరీలో తెలుసుకుందాం..జీర్ణ సమస్యలు: పనీర్ పాలతో తయారవుతుంది. చాలా మందికి తెలియనిది ఏంటంటే..లాక్టోస్ లేదా కేసిన్ జీర్ణం కావడంలో ఇబ్బంది ఉంటుంది. దీనివల్ల రోజూ పనీర్ తింటే కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి.జీర్ణ సమస్యలు: పనీర్ పాలతో తయారవుతుంది. చాలా మందికి తెలియనిది ఏంటంటే..లాక్టోస్ లేదా కేసిన్ జీర్ణం కావడంలో ఇబ్బంది ఉంటుంది. దీనివల్ల రోజూ పనీర్ తింటే కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి.నాణ్యత సమస్య: మనం ఇప్పుడు వాడే పాల నాణ్యత గతంలో లాగా లేదు. ఇందులో హార్మోన్లు, ఇతర రసాయనాలు ఉండే అవకాశం ఉంది. అలాంటి పాలతో చేసిన పనీర్ తినడం వల్ల అవాంఛిత రసాయనాలు మన శరీరంలోకి చేరతాయి. రెస్టారెంట్లలో వాడే పనీర్ నాణ్యత కూడా అంతగా ఉండదు.అనారోగ్య సమస్యలు: పనీర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం, జీర్ణక్రియపై ఒత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు ఉన్నవారికి ఇది మరింత హాని చేస్తుంది.ఎలా తినాలి?: పోషకాహార నిపుణుల ప్రకారం.. పనీర్‌ను రోజూ కాకుండా అప్పుడప్పుడు తినడం మంచిది. అలా తిన్నప్పుడు కూడా పనీర్‌తో పాటు ఎక్కువగా కూరగాయలు చేర్చుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో తక్కువ కొవ్వు ఉన్న పాలతో పనీర్‌ను తయారు చేసుకోవాలి. పనీర్‌ను వేయించడం కాకుండా గ్రిల్ చేయడం, సలాడ్స్‌లో కలుపుకోవడం లేదా పచ్చిగా తినడం మంచిది.అన్నిటికంటే ముఖ్యంగా పనీర్ మంచిదే అయినా.. మితంగా మాత్రమే తీసుకోవాలి. అలాగే ఒక్క పనీర్‌పైనే ఆధారపడకుండా ఇతర ప్రోటీన్ ఆహారాలను కూడా తింటూ సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మొత్తంగా పనీర్ ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ రోజూ కాకుండా అప్పుడప్పుడు, సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల దాని పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.



# నేడు మహా పాదయాత్ర

## 30 మంది స్వాములతో శబరిమలై బయలుదేరనున్న రాము స్వామి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి శ్రీ నవరత్నాలయ దేవస్థానం నుండి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి మూడవసారి మహా పాదయాత్ర నేడు ప్రారంభమవుతోంది.. ఈ యాత్ర సుమారు 1600 కిలోమీటర్లు శంకర్పల్లి షాద్నగర్ మీదుగా తిరుపతి చేరుకొని వెంకటేశ్వరుని దర్శనం చేసుకుని అక్కడినుండి కాణిపాకం సిద్ధి వినాయకుని దర్శనం చేసుకుని అక్కడనుండి అరుణాచలం గిరి ప్రదర్శన చేసుకుని శబరిమల కొండకు పయనమవుతారు. సుమారు 30 మంది అయ్యప్ప స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. యాత్ర ప్రారంభానికి ముందు అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీర్వాదం కోరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని నిర్వాహకులు గురుస్వామి సాహితీ రాము తెలిపారు. ఈ సందర్భంగా భక్తులందరూ హాజరై, స్వామి ఆశీస్సులు పొందాలని ఆయన ఆహ్వానించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీ నవరత్నాలయ దేవస్థానం నుండి పోతిరెడ్డిపల్లి వరకు సామూహిక ర్యాలీ ఉంటుందని ప్రతి ఒక్కరు స్వామి భక్తులు హాజరు కావలసిందిగా కోరారు.ఽ



# అధైర్యపడోద్దు అండగా ఉంటానని హామీ

**-చిన్ననాటి స్నేహితురాలికి కవిత పరామర్శ**

**-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

అధైర్యపడోద్దని కష్ట సమయంలో తాను అండగా ఉంటానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మి కి భరోసా ను ఇచ్చారు. ఇటీవల వెంకటలక్ష్మి భర్త మల్లారెడ్డి మరణించడంతో విషయం తెలుసుకున్న కవిత ఆమెను ఓదార్చి ధైర్యం ఇవ్వడం కోసం ఆదివారం రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామానికి వచ్చి స్నేహితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 20 రోజుల వ్యవధిలోనే రెండోసారి చింతమడకకు రావాల్సి వచ్చిందని, 20 రోజుల క్రితం తాను బతుకమ్మ ఆడాటానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి తనకు స్వాగతం పలికారన్నారు. ఆ రోజు తన స్నేహితులు వెంకటలక్ష్మి, బాలమణి లతో కలిసి చిన్నప్పుడు బతుకమ్మ ఆడుకున్న రోజులను గుర్తు చేసుకుని, వారితో కలిసి ఆడిపాడినట్లు తెలిపారు. ఆడబిడ్డకు భర్తను కోల్పోవడానికి మించిన కష్టం ఇంకొకటి ఉండదని, ఆమె ఈ కష్టం నుంచి బయట పడాలని, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకుంటున్నట్లు తెలిపారు.



# విద్యార్థులను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నీట్ ప్రవేశ పరీక్షలో విజయం సాధించి ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం. ఆదివారం సంగారెడ్డిలో గల వైయస్సార్ భవన్ లోని సంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం తరపున ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలు విజయం సాధించిన జంగం ధీరజ్ స్వామి, మఠం బిల్వ శ్రేష్ట, పట్లోళ్ల సుదీప, చల్మెడ మహాదేవ్ పడిశెట్టి శ్రావ్య మడపతి కాత్యాయని, నాయి కోటి కీర్తన లను మెమెంటోలను మరియు శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ డాక్టర్లు సంఘంలో చాలా ప్రధాన పాత్ర వహిస్తారు అలాగే వైద్య నారాయణ హరి అన్నా పేర్కొన్నారు ముఖ్య అతిథు డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మీరు కాబోయే డాక్టర్లు ఇక్కడికి ఆపకుండా ఎమ్మెస్ ఎండి చేసి మంచి భవిష్యత్తును సాధించగలరని మనస్ఫూర్తిగా నేను కోరుచున్నాను అని అన్నారు ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ముక్య సలహాదారులు చంద్రయ్య స్వామి కార్యదర్శి సుధాకర్ గౌడ్, అధికార ప్రతినిధి మంగ గౌడ్ కార్మిక విభాగ అధ్యక్షుడు సుదర్శన్ యువజన యువజనవిభాగం అధ్యక్షుడు జావీద్ సంగమేశ్వర్ శివ ప్రభు ముఖ్య అతిథులు డాక్టర్ మల్లికార్జున ఎన్ శివకుమార్ మహిళా అధ్యక్షురాలు మంజుల గౌడ్ ప్రధాన కార్యదర్శి వీరమణి నిర్మల తదితరులు పాల్గొన్నారు

# దొంగ అనుకొని యువకుడికి నిప్పంటించిన వారి అరెస్ట్,రిమాండ్



**చేగుంట:: మేజర్ న్యూస్::**

అర్ధరాత్రి వేళ ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనాల వద్ద ఆగడంతో,అక్కడున్న వారు వారిని దొంగలనుకొని కొట్టి,కట్టేసి,నిప్పంటించిన సంఘటనకు బాధ్యులైన వారిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రామాయంపేట సి.ఐ వెంకట రాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తో కలిసి ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలీలా ఉన్నాయి. చిన్న శంకరంపేట మండలం జంగరాయికి చెందిన ఎర్రోళ్ల మహిపాల్ తన మిత్రుడు బందెల మోహన్ అలియాస్ రోహన్ తో కలిసి ద్విచక్ర వాహనంపై తన అత్తగారిల్లు అయిన చేగుంట మండలం వడియారం గ్రామానికి భార్యను చూసేందుకు ఈ నెల 3 తేదీన వచ్చాడన్నారు. అదే రోజు మధ్య రాత్రి తిరిగి తన గ్రామానికి వెళుతున్న సమయాన ఒక ద్విచక్ర వాహనం వద్ద ఆగడంతో,అక్కడున్న దొంతి రామకృష్ణ, గుండ్ల రమేష్, వరికుక్కల అనిల్ మరి కొంత మంది వారిని దొంగలు అనుకొని కొట్టారన్నారు. అంతటితో ఆగక వారు బందెల మోహన్ ను అక్కడ ఉన్న విద్యుత్తు స్తంభానికి కట్టివేసి, అతని వద్ద ఉన్న పెట్రోల్ ను తీసి, అతనిపై పోసి, సిగర్ లైటర్ తో నిప్పంటీంచ్చారన్నారు. దాంతో తీవ్రంగా కాలిన గాయాలైన మోహన్ ను అదే రాత్రి గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స జరుగుతొందన్నారు.అతని వాంగ్మూలం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన దొంతి రామకృష్ణ, గుండ్ల రమేష్, వరి కుక్కల అనిల్ లను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి, ఇంకా ఎవరైనా ఈ సంఘటనలో పాల్గొన్నట్లు తెలితే, వారిని కూడా అరెస్టు చేసి, రిమాండ్ కు తరలిస్తామని సిఐ వెంకట రాజా గౌడ్ తెలిపారు.

# దుబ్బాక జె డ్పి టి సి బరిలో బండ నర్సింలు.

**- ప్రజల సమస్యలే నా సమస్యలు..**

**ప్రజా సేవే నా లక్ష్యం..**



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మండల జడ్పిటిసి బరిలో సీనియర్ న్యాయవాది ప్రముఖ జర్నలిస్టు విద్యావేత్త పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన బండ(లాయర్ ) నర్సింలు బరిలో ఉన్నట్లు తెలుస్తుంది. దుబ్బాక జడ్పిటిసి ఎంపీపీ ఎస్సీ కావడంతో పలువురు ఆశావాహులు ముందుకొస్తున్నారు. దుబ్బాకలో గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేసి ప్రముఖ న్యాయవాదిగా విద్యావేత్తగా పేరు సంపాదించుకున్న లాయర్ నర్సింలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దుబ్బాక జెడ్పిటిసి గా పోటీకి సిద్ధంగా ఉన్నారు. పేద కుటుంబంలో పుట్టి పేదల సాధక బాధకాలు తెలిసిన వ్యక్తి నర్సింలు పేద ప్రజలకు న్యాయవాదిగా ఇటు జర్నలిస్టుగా ఎంతో సేవలు చేసి వ్యక్తి. జడ్పిటిసి గా బడుగు బలహీన వర్గాలకు చెంది పోటీ చేస్తున్ననని ప్రచారం కొనసాగిస్తున్నారు.